శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి నందిసేవ ఉత్సవం



**బుచ్చి మే 4 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో వెండి నందిసేవ ఉత్సవం అంగరంగా వైభవంగా జరిగింది.మహాకుంభాభిషేకం పూర్తి అయిన సందర్భంగా వెండి నందిసేవ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,కొలను రాజారెడ్డి,పూజతమ్మలు స్వయంగా స్వామి వారి ఉత్సవాన్ని మోసి తరించారు. కార్యక్రమాలను ఆలయ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## రామావతారంలో నర్శింహస్వామి

**వింజమూరు, మే 4 ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనర్శింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం హనుమంతుసేవ ఎంతో వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ ఆవరణలో యాగశాలలో వేదపారాయణం, హనుమ గాయత్రీ , రామగాయత్రీ హోమాలు జరిపారు. లక్ష కుంకుమార్చన చేశారు. సాయంత్రం స్వామివారిని హనుమంతు వాహనంపై శ్రీరామచంద్రుని అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. బాణాసంచా మోతలమధ్య, మంగళవాయిధ్యాల నడుమ భక్తుల జనసందోహం మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యుత్‌దీపకాంతులతో , ప్రత్యేక



ఆర్చీలతో స్వామివారి క్షేత్రం శోభాయమానంగా కన్పించింది. ఈసందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. వింజమూరులోని పడమటివీధి వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మ్యూజికల్‌నైట్ సాంస్కృతిక కార్యక్రమాలను నిర వ్హించారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయకమిటీ చైర్మెన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు.

## వైభవంగా నర్శింహస్వామి జయంతి వేడుకలు



**వింజమూరు,మే4ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల లోని నీలగిరిపర్వతంపై వేంచేసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీలక్ష్మీనర్శింహస్వామి జయంతి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. గురువారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు , అభిషేకాలు నిర్వహించారు. కుంకుమార్చన , పంచామృతాభిషేకం చేశారు. వైశాఖ శుద్ధ చతుర్ధశినాడు నారసింహస్వామి జయంతి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నారసింహుడు కోపోద్రేకుడిగా కన్పిస్తాడే తప్ప ఆ కోపం వెనుక ఎంత కారుణ్యం దాగిఉందో వైకుంఠ ద్వారపాలకులైన జయ, విజయులు శాపవశాత్తు మూడు రాక్షసజన్మలెత్తి శ్రీహరిచేత సంహరింపబడి తిరిగి వైకుంఠంలో చేరుకుంటారు. ఆరాక్షస అవతారాల్లో జయవిజయులు మొదటిగా హిరణ్యాకక్షకుడు, హిరణ్యకశుపుడుగా జన్మిస్తారు. శ్రీహరి వరాహ అవతారం ఎత్తి హిరణ్యాకకక్షకుడిని సంహరిస్తాడు. దాంతో హిరణ్యకశ్యపుడు శ్రీహరిపై ద్వేషం పెంచుకొని ప్రతీకారం తీర్చుకునేందుకు ఘోరతపస్సు చేసి బ్రహ్మఅనుగ్రహం పొంది తనను పగలు కాని, రాత్రికాని, ఇంటి బయటకాని, లోపలకానీ, భూమిపైకానీ, ఆకాశంలో కానీ , అశ్రతంతోకాని, శాస్త్రం చేతకాని, మనిషిచేతకానీ, మృగం చేతకానీ చంపకుండా ఉండే వింత షరతులతో కూడిన వరాన్ని పొందాడని కానీ హిరణ్యకశుపుని భార్య లీలావతికి పరమ విష్ణుభక్తుడైన ప్రహ్లాదుడు జన్మిస్తాడు. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచే హరిభక్తుడైన ప్రహల్లాధుని హరిభక్తి మానమని ఎంతబోధించినా, బెదిరించినా చంపే ప్రయత్నం చేసినా మనసు మార్చుకోడు. తండ్రి ప్రయత్నిస్తున్నకొద్ది ప్రహ్లాదునిలోని భక్తి మరింత ఎక్కువ కాసాగింది. చివరకు ప్రహ్లాదుని మృత్యువు వరకు తీసుకెళ్ళినా విష్ణుమూర్తి రక్షిస్తుండేవాడు. హిరణ్యకసిపుడు ప్రహ్లాదుని స్వామి ఎక్కడ అని అడగ్గా స్వామివారి అవతారాన్ని సాక్షాత్తు చూపెడతాడు. హిరణ్యకసిపుడిని స్వామివారుతన తొడలపై పడుకోబెట్టుకొని సంహరించాడని భక్తులకు వివరించారు. క్షేత్ర పాలకుడైన శ్రీఅభ యాంజనేయస్వామికి సహస్రనామార్చ జరిపించారు. 12ప్రధాన ద్రవ్యాలతో,108 కలశాలతో స్వామివారికి అభిషేకం, ముత్తయిదువలతో లక్ష కుంకుమార్చన జరిపించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈకార్యక్రమాలను ఆలయ ధర్మకర్త అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు.

## గృహ నిర్మాణాల ప్రగతిపై డిపిఓ ఆరా



**తోటపల్లి గూడూరు,మే4,ప్రభాతవార్త** జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుస్మిత గురువారం మండలంలోని వరిగొండ 1వ సచివాలయపరిధిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.జగనన్న కాలనీలో గృహనిర్మాణాల ప్రగతిపై అధికారులతో పాటు లబ్ధిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు.త్వరితగతిన గృహనిర్మాణాలు పూర్తి చేయాల్సినఅవసరాన్ని వివరించారు.సచివాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మసులుకోవాలన్నారు.ఈ తనిఖీలు ఈవోపీఆర్డి నారాయణరెడ్డి,పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది స్థానిక కాంట్రాక్టర్లు ఉన్నారు.

## నృసింహుని సన్నిధిలో ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి



**పెంచలకోన(రాపూరు), మే04ప్రబాతవార్త** పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిని గురువారం నృసింహ జయంతిసందర్భంగా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, వేదపండితులు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతంపలికారు. వేదపండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఒ కోవూరు జనార్ధన్ రెడ్డిలు స్వామి వారి చిత్రపఠన్ని,శేషవస్త్రాన్ని,తీర్ధ ప్రసాదాలను ఏస్పీకి అందజేశారు. డిఏస్పీ కోటా రెడ్డి, రాపూరు సిఐ,ఎస్ఐలుకోటేశ్వర రావు, కాంతి కుమార్ తదితరులున్నారు.

# స్వర్ణ గరుడవాహనంపై నృసింహా స్వామి







**పెంచలకోన(రాపూరు),మే04 ప్రభాతవార్త** గోవిందా,గోవిందా అంటూ భక్తులు పెద్ద ఎత్తున చేసిన నామస్మరణలతో పెంచలకోనలోని కోండ కోనలుమార్మోగి పోయాయి. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు గురువారం నృసింహ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చినభక్తులతో పెంచలకోన నిండిపోయింది. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు కోనకు చెరుకోని తలనీలాలు సమర్పించుకోని,స్వామి వారి పుష్కరిణిలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భారులు తీరారు. సాయంత్రంస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను తిరుచ్చిపై వుంచి సహస్ర దీపాలంకరణ మండపానికి తీసుకువచ్చి 1008 దీపాలవెలుగులో స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి 12 గంటలకు స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైనస్వర్ణ గరుడ వాహనాన్ని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి దానిపై ఇంకా సుందరంగా ఆలంకరించినశ్రీ పెనుశిల లక్ష్మీ నారసింహ స్వామి వారిని వుంచి భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు, గిరిజనవాయిద్యాల మద్యస్వామి స్వర్ణ గరుడ వాహనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారి స్వర్ణ

### వైభవంగా నృసింహుని జయంతి
### కోనలో ఇసుకేస్తే రాలనంత భక్తులు

గరుడోత్సవం సందర్భంగాజిల్లా నుండే కాక, తిరుపతి,అన్నమయ్య, కడప,అనంతపురం,కర్నూలు జిల్లాల నుండి, తెలంగాణా, కర్నాటక, తమిళనాడునుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై గోవింద నామ స్మరణలు చేస్తూ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. స్వర్ణ గరుడవాహనోత్సవం సందర్భంగా ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు,ఆత్మకూరు డిఏస్పీ కోటా రెడ్డి పర్యవేక్షణలో రాపూరు సిఐ కోటేశ్వర రావు,రాపూరు కండలేరు ఎస్ఐలు కాంతి కుమార్,పత్తిపాటి అనుషాలు,బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన ఇతర పోలీసు సిబ్బందితో కలసి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాష్టకమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఒ కోవూరు జనార్ధన్ రెడ్డి, పలువురు పాలకమండలి సబ్యులు, రాపూరు తహశిల్దార్ సుభాషిణి, రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వేదపండితులు త్రినాద్ స్వామి, నాగరాజు స్వామి, తిరుమల..తిరుపతి దేవస్థానం వేదపండితులు వున్నారు.

# ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు అప్రమత్తంగా వుండాలి



**కావలి రూరల్, మే 4 ప్రభాతవార్త** ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు అప్రమత్తంగా వుండి వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండాలని అగ్నిమాపక అధికారి సిద్దార్ద తెలిపారు. కావలి ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలో వున్న ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో ఎన్‌సిసి క్యాంప్‌లో భాగంగా గురువారం అగ్నిమాపక సిబ్బంది చేత ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సిద్దార్ద ఎన్‌సిసి క్యాడెట్లనుద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు గ్యాస్ లీక్ కావడం, ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఫైర్ ఫైటింగ్ సిబ్బంది ప్రయోగాత్మకంగా ఎన్‌సిసి క్యాడెట్ల చేత చేయించారు. మంటలను ఏ విధంగా అదుపులోకి తీసుకురావాలో సిబ్బంది చేసిన విన్యాసాలు అందర్ని ఆకట్టుకున్నాయి. శిక్షణలో భాగంగా ఫైరింగ్,డ్రిల్, యోగాలలో ఎన్‌సిసి క్యాడెట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కమాండెంట్ లెఫ్టెంట్ కల్నల్ సునీల్‌కుమార్, ఎన్‌సిసి అధికారులు బాలబ్రహ్మాచారి, సౌజన్య, శ్యాంకుమార్, ప్రదీప్, శ్రీపతి ప్రసాద్, జావిద్, ఆర్టీ స్టాఫ్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు ఎక్కువగా జరిగేటట్లు చూడాలి

**కావలి, మే 4 ప్రభాతవార్త** ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు ఎక్కువగా జరిగేటట్లు చూడాలని డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ పెంచలయ్య తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ కావలి డివిజన్ డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్‌బ్రిజిత ఆధ్వర్యంలో కావలి డివిజన్ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌యంలతో గురువారం కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డియంఅండ్‌హెచ్‌వో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య శాఖ గర్భవతులకు సేవలందించాన్నారు. వారికి ప్రభుత్వాసుపత్రులలో కాన్పులు జరిగేలా చూడాలన్నారు. నూతనంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ సర్వీసులు ఏ విధంగా ఉపయోగపడతాయి, చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాక్సినేషన్ ఆవశ్యకతపై తెలియజేయాలన్నారు. ఇంటింటికి తిరిగి హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. ఎఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆదేశించారు.డిటిసివో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ దయాకర్, డిపియంవో హరిచంద్రగౌడ్, వైద్యాధికారులు, ఎఎన్‌యంలు పాల్గొన్నారు.



# మోటార్‌బైక్‌ల దొంగలు అరెస్ట్.. 11 లక్షలు సొత్తు స్వాదీనం

**వెంకటాచలం మే 4 ప్రభాతవార్త** జల్సాలకు చెడు వ్యసనాలకు బానిపై పార్కింగ్ చేసిన మోటర్‌బైక్‌లు, రాత్రి పూట చోరీలు, దోపిడిలు చేసి పోలీసులకు నిద్ర లేకుండా చేస్తున్న మోటర్‌బైక్‌ల ఘరానా దొంగలను పోలీసులు పట్టుకున్నారు.గురువారం వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో రూరల్ డిఎస్పీ వీరాంజనేయరెడ్డి నిందితులు చోరికి గురైన సొత్తును మిడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు.జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాలు మేరకు డిఎస్పీ విరాంజనేయరెడ్డి పర్యవేక్షణలో వెంకటాచలం సత్రం సిఐ రంగాధరరావు ఆద్వర్యంలో ప్రత్యేక బృందముగా ఏర్పాడి ఘరానా



దొంగలను అరెస్ట్,చేసి వారి వద్ద నుంచి 11, లక్షలు విలువ చేసే సొత్తును స్వాదీనం చేసుకున్నారు. .నెల్లూరు రూరల్ మండలంలోని కల్లూరుపల్లికి చెందిన చంద్రశేఖర్,కొల్లపూడి నవీన్, షేక్ సుభాని,కురుగొండ మహేంద్ర, షేక్ నురుల్లా, వెంకటగిరి,చిల్లకూరు, నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో చోరిలకు పాల్పడిన నేరస్తులుగా గుర్తించారు. వీరి వద్ద నుంచి 11, సవర్లు బంగారం, మోటర్‌బైక్‌లు,టీవిలును స్వాదీనం చేసుకున్నారు. ఘరానా దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సిఐ గంగాదరరావును ఎ,ఎస్ఐ గిరిధర్ ఐడి పార్టీ సిబ్బందిని డిఎస్పీ అబీనందించారు.కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరపరనట్లు డిఎస్పీ తెలిపారు.

# నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో జరిగే అన్ని నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు తప్పక ఉండాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగప్రసాద్ అన్నారు. కోవూరులోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయంలో గురువారం ఆయన సబ్‌డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీజీఎంపీ పథకం కింద 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 615 పనులు 23.24 కోట్ల వ్యయంతో మంజూరయ్యాయన్నారు. అందులో 262 పనులు పూర్తికాగా 162 పనులు వివిధ



దశల్లో ఉన్నాయని, 205 పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు ఈ పనులకు సంబంధించి 2.35 కోట్ల నిధులు వ్యయం చేయడం జరిగిందన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద జీవో నెంబర్ 50 ప్రకారం 1960 పనులు మంజూరయ్యాయని, అందులో 452 పనులు పూర్తికాగా.. 1053 పనులు వివిధ దశల్లో ఉన్నాయని, 372 పనులు టెండర్ దశలో ఉన్నాయన్నారు. మొత్తం ఈ పనులకు సంబంధించి 253 కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకు 34 కోట్ల మేర నిదులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటికే తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాల్లోని ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకొకసారి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయించేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో డీఈ లీలాప్రకాష్ , ఏఈలు వినయ్, హరికృష్ణ, హాజరత్తయ్య, రమేష్ ఉన్నారు.

## గంధమహోత్సవానికి పాతపాటి ఆర్థికసాయం



అనంతసాగరం,మే4(ప్రభాతవార్త): అనంతసాగరం మండలం సోమశిలలో ఈనెల 6న శ్రీశ్రీశ్రీహజరత్ మౌలాలి 15వ గంధమహోత్సవం సందర ్భంగా మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు పాతపాటి మధు సూధన్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేసినట్లు కార్యనిర్వాహకులు గురువారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గంధమహోత్సవానికి మండల టిడిపి నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి 20వేల రూ పాయలు ఆర్థిక సహాయం అందించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, గంధమహోత్సవ కార్యనిర్వాహకులు సయ్యద్ శోభ , పెద్ద కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ సభ్యులుగా మాలకొండారెడ్డి



**కావలి, మే 4 ప్రభాతవార్త** కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ కమిటీ సభ్యులుగా సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డిని నియమించారు. అలు పెరగని సంఘ సేవకుడుగా సమాజాన్ని మేలుకొలుపుతున్న సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డిని రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు కావలి న్యాయస్థానానికి మండల న్యాయ సేవాధికారిక సభ్యులుగా నియమించారు. మాలకొండారెడ్డి అనేక న్యాయ విజ్ఞాన సదస్సులు, ప్రభుత్వ చట్టాలపై ప్రజలను చైతన్యపరుస్తూ నిరంతరం సామాజిక రుగ్మతలపై పోరాడుతున్న సామాజిక ఉద్యమ కార్యకర్త. ఆయన అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు గౌరవ సలహాదారుడుగా కూడా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా పలువురు మాలకొండారెడ్డిని అభినందించారు.

## హెటెరో లాబ్స్‌కు ఎమ్మెస్సార్ విద్యార్థులు 15 మంది ఎంపిక




**కావలి, మే 4 ప్రభాతవార్త** కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో గురు వారం నిర్వహించిన హెటెరో లాబ్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 15 మంది ఎమ్మెస్సార్ విద్యార్థులు ఎంపిక య్యారు. జూనియర్ కెమిస్ట్, జూనియర్ ఆపరేటర్, జూనియర్ ఆఫీసర్, క్వాలిటేటివ్ అస్సూ రెన్స్/క్వాలిటేటివ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌లలోని పోస్టులకు హెటెరో లాబ్స్ కంపెనీ ప్రతినిధులు ఈ ఎంపి కలు నిర్వహించారు. ఈ ఎంపికలకు వంద మంది విద్యార్థులు హాజరుకాగా రాతపరీక్ష, హెచ్ఆర్ రౌండ్ నిర్వహించారు. చివరగా 15 మంది ఎమ్మెస్సార్ కళాశాల విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి మాట్లాడుతూ ఎంపికైన వారికి వార్షిక వేతనం 2.68 లక్షల రూపాయలు వుంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్‌లోని ఏపిఐ మాన్యుఫాక్చరింగ్ యూనిట్స్‌లో పనిచేస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెటెరో లాబ్స్ హెచ్ఆర్ సీమోను, అధ్యాపకులు మహ్మద్ హుస్సేన్, మౌనిక, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఈకెవైసి ప్రక్రియను మే 31వ తేది వరకు పొడిగించాలి



**కావలి, మే 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఈకెవైసి ప్రక్రియను ఈ నెల 31వ తేది వరకు పొడిగించాలని కావలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. గురువారం కావలి అసిస్టెంట్ ట్రెజరి అధికారి ఆర్.జగజ్జీవన్‌రామ్, కావలి సబ్ ట్రెజరీ అధికారి వి.సంపత్‌లను కావలి డివిజన్ ట్రెజరీ కార్యాలయంలో వారు కలిసి పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. పెన్షనర్లు ఈ నెల 10వ తేదిలోగా ఈకెవైసి ప్రక్రియను చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశించిందని తెలిపారు. పెన్షనర్లు చాలా మంది ఈకెవైసి ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన వారు అనారోగ్య కారణంతో ట్రెజరీ కార్యాలయానికి రాలేకపోతున్నారని తెలిపారు. మంచానికే పరిమితమై రాలేని పెన్షనర్ల ఇంటి వద్దకు వెళ్లి ఈకెవైసి పూర్తి చేయించాలని కోరారు. పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సహకరిస్తున్న ఎటివో, ఎస్‌టివోలకు, వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి మొగల్ సిరాజ్‌బేగ్, మాజీ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, మాజీ అసోసియేషన్ అధ్యక్షులు వి.రోశయ్య, మాజీ జాయింట్ కార్యదర్శి తేళ్ళ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నిసేవలకు మేమేనా భాధ్యతలనుంచి తొలగించండంటూ వెల్ఫేర్లు వేడుకోలు

**వరికుంటపాడు,మే4,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏసంక్షేమపదకం చేపట్టిన సచివాలయాలలో ఏరకమైన సేవలం దించాలన్న తామె ముందుండాల్సిన పరిస్తితి వుందనివెల్ఫేర్ అసిస్టెంట్లు తమగోడును వెళ్ళబుచ్చుకుం టున్నా రు.వరికుంటపాడు మండలంలో 12గ్రామ సచివాలయాలు వుండగ అందులో 6 సచివాలయాలలో వెల్ఫేర్‌అసిస్టెంట్లు తమ విధులతోపాటు అదను విధులైన డిజిటల్ అసిస్టెంట్లుగ,బి.ఎల్.ఒలగ,హౌసింగ్ పనులు ఎస్.డి.జి సర్వే,సిటిజన్ ఔట్‌రీజ్ సర్వే వంటిపనులతోపాటు అందుబాటులో లేని గ్రామవాలంటీర్ల వై.ఎస్.ఆర్ పెంన్షన్ కానుకనుసైతం తామే అందించాలన్సిన పరిస్థితి ఏర్పడిందని ఈఅదనపు భారాన్ని మోయలేకమానసిక వత్తిడికి గురౌతున్నామని ఆవేదన చెందుతున్నారు.వై.ఎస్.ఆర్ పెన్షన్‌నగదు బ్యాం కులనుండి పంచాయతీ కార్యదర్సులు తీసుకురావలసి వుండగ ఆపనినికూడా తామే బ్యాంకులవద్ద పడి గాపులు కాస్తూ రాత్రివేళల్లో సైతం నగదు తీసుకొని వెళుతున్నామని ఆక్రోషాన్ని వెళ్ళకక్కు తున్నా రు.అదికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న తమకు పనిభారం తగ్గించకపోగ అడిగినామని సాకుతో మరో పనిని అప్పగిస్తు ఇబ్బందిపెడుతున్నారంటు ఆవేదన చెందుతున్నారు.కావున జిల్లా ఉన్నతాదికారులు స్పం దించి వెల్ఫేర్ అసిస్టెంట్లపై పనిభారాన్ని తగ్గించాలని కోరుతున్నారు.

## వీధిలైట్లు పునరుద్ధరణ

డవలేటివారిపాలెం మే 4, ప్రభాతవార్త మండలంలోని అయ్యవారిపల్లె పంచాయతీలో వీధిలైట్లు పునరుద్ధరిం చారు. మాలకొండ, రామలింగాపురం అయ్యవారిపల్లె గ్రామాల్లో విద్యుత్‌సరఫరాకు సంబందించిన పనులు ను ముమ్మరంగా చేపట్టారు. ప్రధానంగా ఈ నెల 6న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి జయంతి నిర్వహణ సందర్భంగా మాలకొండలో భక్తుల అవసరనిమిత్తం అవసరమైన అన్ని లైట్లును వినియోగంలోకి తీసుకొచ్చినట్లు సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు (బుజ్జి)తెలిపారు.విద్యుత్ తీగలు సరిచేయడం, బల్బులు వేయడం తదితర పనులును వేగవంతంగా నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సంజీవినితో వైద్యం అందిస్తున్న కాకర్ల




వరకుంటపాడు,మే4,ప్రభాతవార్త:సంజీవిని ఆరోగ్యరథం ద్వారా ప్రజల నాడిని పరిశీలిస్తు ఆరోగ్యమే మహా భాగ్యంగ సేవలందిస్తున్న కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ గురువారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లెలో వైద్య సే వలందించారు.సంజీవినిద్వార 200కు పైగ వ్యాదినిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తు ప్రజల గుండెల్లో తనదైన ముద్రనుకాకర్ల ఏర్పాటుచేసుకుంటున్నారు.ఈఆరోగ్యరథంద్వార ప్రభుత్వంకూడ అందించని సేవలందిస్తు 129మంది గ్రామస్తులకు వివిదరకాల ఉచిత పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగ మందులు పంపిణి చేశారు.ఇలా ప్రతిగ్రామాన ఉచితవైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకున్న కాకర్లట్రస్టుచైర్మన్ కాకర్ల సురే ష్‌ను ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు నాదెండ్ల సూర్య నారా యణ,నాదెండ్ల రాజేంద్ర,పెండ్యాల సూర్యనారాయణ,కోటా అనందశర్మ,సందిరెడ్డి మాలకొండ య్య,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తాం

**సీతారామపురం మే 4 ప్రభాతవార్త** సీతారా మ పురం మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా పంట దిబ్బతిని నష్టపోయిన ప్రతి రైతును ప్రభు త్వం తరపున ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురావారెడ్డి, రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ పిసి అల్లూరు రాజులు పేర్కున్నారు .గురు వారం మండలంలో పర్యటించి మండలకేంద్రమైన సీతారామపురంలో రైతులతో మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మా ట్లాడుతు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో సరైన సమయానికి వర్షాలు పడుతు ప్రతి చోట నీరు పుష్కలంగా ఉందని త్రాగు సాగునీటికి సమ స్యలే దని అయితే ఇటీవల కురుసు ్తన్న వర్షాలకు దెబ్బతిన్న పంటకు చెందిన రైతుల పంట వివరాలను నష్టాన్ని వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో తెలపాలని,మండలంలో నష్టపోయిన రైతుల సమస్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి మండలంలో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తరపున ఆదుకునేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రతిపక్షపార్టీలన్ని ఏకమైనా జగన్‌మోహన్‌రెడ్డి కుర్చీని కదపలేరని రాబోయే 2024 ఎన్నికలలో వైసిపి విజ యడంకా మోగించి



వైసిపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని వారు జోస్య ం చెప్పా రు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య,సోడా పెద



















**లేలేత సూర్యకిరణాలు సృస్తుంటే.. అందులో నదీతీరాన ఆ ఆహ్లాదం... సుందర మనోహర దృశ్యం.. ఆ అనుభూతిని మాటల్లో వర్ణించలేము. మత్స్యకారులు సైతం తమ వలలకు పని చెప్పి.. చేపలను వడిసి పడుతున్న దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది**

ఫోటోలు: నందా మాల్యాద్రి

## నియోజకవర్గంలో నిధుల దుర్వినియోగంపై త్వరలో బట్టబయలు చేస్తా



**బిట్రగుంట, మే 4 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో గడిచిన నాలుగు సంవత్సరాలలో వివిధ ప్రభుత్వ గ్రాంట్ల కింద మంజూరైన ఎఫ్‌డిఆర్, ఉపాధి హామీ పథకం తదితర వాటి క్రింద విడుదలైన నిధులు పక్కదారి పట్టి భారీగా అవినీతి జరిగిందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆరోపించారు. మండలంలోని జక్కేపల్లిగూడూరు గ్రామంలో గురువారం టిడిపి నేత కుమార్తె శుభకార్యానికి విచ్చేసిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాలకు ఏఏ పథకాలకు ఎంత నిధులు మంజూరయ్యాయి ఎక్కడ ఖర్చు పెట్టారు వాటి వివరాలపై సమాచార హక్కు చట్టం క్రింద పార్టీ అధిష్టానవర్గం సమాచారం కోరి వుందన్నారు. ఆ వివరాలు వెల్లడికాగానే కావలి నియోజకవర్గంలో జరిగిన అవినీతిని తాను బట్టబయలు చేస్తానన్నారు. రోడ్ల మరమ్మతులకు ప్రతి ఏడాది నిధులు మంజూరవుతాయని అయితే ఎక్కడ కూడా తట్ట మట్టి వేసిన పాపానపోలేదని దుయ్యబట్టారు. వివిధ గ్రాంట్ల కింద మంజూరైన నిధులను ఖర్చు చేసినట్లు తప్పుడు రికార్డులు నమోదు చేశారని ఆరోపించారు. రెండో పంటకు నియోజకవర్గంలోని రైతులకు సాగునీరందిస్తామని పదేపదే చెబుతున్నారని కాలువల మరమ్మతులు చేపట్టకుండా ఎలా అందిస్తారని ఆయన ప్రశ్నించారు. రైతులే కాలువలు శ్రమదానం ద్వారా బాగు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. విలేకర్ల సమావేశంలో ఇంకా అల్లూరు మండల సీనియర్ నేత బీద గిరిధర్, బోగోలు మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నాగేశ్వరరావు, ఎల్.సుధీర్‌బాబు, పార్టీ నేతలు కోడూరు వెంకటేశ్వర్లరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**పొదలకూరు మే 4 ప్రభాతవార్త** వేసవిలో ప్రజల దాహం తీర్చడానికి దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తుంటారని ఇవి ఎంతో అభినందనీయమైన విషయమని రాష్ట్ర దేవాంగ కార్పోరేషన్ డైరక్టర్ కోనం బ్రహ్మయ్య అన్నారు. గురువారం స్థానిక పంచాయితీ బస్టాండ్ ఆవరణంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఆద్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కోనం బ్రహ్మయ్య మాట్లాడుతు వేసవిలో చలివేంద్రం ప్రజలకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు వేసవి పూర్తి అయ్యేంత వరకు ఈ చలివేంద్రం అందుబాటులో ఉంటుందని ప్రయాణికులు స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే మంచినీరుతోపాటు మజ్జిగ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు సోమా బాస్కర్, గంగవరపు వేణు, ఖాదర్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, హరి, వెంకి, కండే వాసు, రమణయ్య పాల్గొన్నారు.

## పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి



**సైదాపురం మే 4 ప్రభాతవార్త** ప్రభుత్వం రైతుల కొరకు ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ ఏడిఎ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని సైదాపురం, చాగణం, గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను తనిఖీ చేసిపలు రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక వ్యవసాయశాఖ కార్యలయాంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు రైతులకొరకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని వాటిపై వ్యవసాయసహాయకులు అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా ఇకె వైసి యొక్క ప్రాముఖ్యత వైఎస్ఆర్ రైతు భరోసా పథకం, సిహెచ్‌సి పథకంపంటనమోదు గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి సిబ్బంది ఉన్నారు.

## టిప్పుసుల్తాన్ 224 వ వర్ధంతి



**ఉదయగిరి మే 4 ప్రభాతవార్త** ఉదయగిరిలో నవాజ్ కమీటి సభ్యులు మహారాజా టిప్పుసుల్తాన్ 224 వ వర్ధంతినిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 1779 మే 4 వ తేదిటిప్పుసుల్తాన్ అమరుడైన రోజు అని 18 వ శాతాబ్ది ఉత్తరాంధ్రభాగం నుండి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులను గడగడలాడించిన యోదుడని తెలిపారు. భారతదేశానికి బానిసత్వ సంకెళ్ళను రాకుండా తన యుద్ధ తంత్రంతో బ్రిటీష్ పాలకుల గుండెలదిరేలాయుద్ధం చేసిన వీరుడని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో నవాజ్ కమీటి నాయకులు నాయబ్‌బి, సిఐటియునాయకులు వీర్ల తిరుపతయ్య, సిపిఎం నాయకులు పర్దిన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

## రేబాల వద్ద కారు బైకు ఢీ- ఒకరికి గాయాలు



**బుచ్చి మే 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల ముంబాయి రహదారిలో కారు -బైకు ఢీకున్న సంఘటనలో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. బుచ్చిరెడ్డిపాలెం నుండి నెల్లూరు వైపు వెళుతున్న ఒకారు మరో కారును, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈసంఘటనలో ద్విచక్రవాహనదారుడికి తీవ్రగాయాలు కాగా బుచ్చి ప్రభుత్వ వైద్యశాలలో ప్రదమచికిత్స చేయించి నెల్లూరు లోని ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. ఎస్ఐ వీరప్రతాప్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు.

## కంటి ఆపరేషన్లకు 14 మంది ఎంపిక

**బిట్రగుంట, మే 4 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల 30వ తేది డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాల సందర్భంగా నెల్లూరు స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరంలో వివిధ పరీక్షల అనంతరం 14 మందినిఆపరేషన్లు చేయించుకునేందుకు అర్హులుగా డాక్టర్ జి.రాజేంద్రరెడ్డి ఎంపిక చేశారని జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర తెలిపారు. అందులో భాగంగా తొలి విడతగా గురువారం ఐదు మందికి ఆపరేషన్లు చేసేందుకు నెల్లూరుకు తరలించడం జరిగిందని తెలిపారు.

## నాడు-నేడు పనులు ఈ నెల 12 లోగా పూర్తికావాలి



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కింద పనులు మంజూరయ్యాయని, మంజూరైన ఈ పనులు మే 12వ తేది లోగా పూర్తి అయ్యేలా సంబంధిత పాఠశాల ప్రదానోపాధ్యాయులు, సీఆర్‌పీలు తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల సీఆర్‌పీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పనులు చేపట్టేందుకు నిధుల కొరత లేదని, ఏ పాఠశాలలోనైనా నిధుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిదంగా ఈ పథకం కింద చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు సకాలంలో పనులు పూర్తికావాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్, సీఆర్‌పీలు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న కాటంరెడ్డి



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్ ప్రాంతానికి చెందిన భవన కార్మికుడు జి. మల్లికార్జున ఇటీవల రోడునడ ప్రమాదంలో మృతిచెందాడు. కుటుంబానికి పెద్ద కోల్పోవడంతో ఆ కుటుంబంలో తీరని విషాదచాయలు నెలకొన్నాయి. ఇద్దరు చినన పిల్లలతో పూటగడవని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో జెడ్పీటీసీ సభ్యురాలు కవరగిని శ్రీలత ద్వారా సమాచారం తెలుసుకున్న డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ షేక్ అహ్మద్‌లు తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి రూ. 10 వేల ఆర్థికసహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దినేష్‌రెడ్డి, అహ్మద్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రవీంద్ర, సచివాలయ కన్వీనర్ ఖాజావలి, పార్టీ నాయకులు గోపికృష్ణ, వీరయ్య, మల్లికార్జున, గంగయ్య, మున్వర్, తదితరులు ఉన్నారు.

## సీఎం కప్‌లో సైతం జెడ్పీ బాలికల ప్రతిభ




**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన 6 మంది విద్యార్థినులు తిరుపతి జిల్లా తారకరామ స్టేడియంలో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో బాక్సింగ్ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి 2 సిల్వర్, 4 బ్రాంజ్ మెడళ్లను కైవసం చేసుకుని పాఠశాల పేరును మరింత ఇనుమడింపజేశారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థినులు వై. నమ్రత, ఏ. జయంతి సింగ్‌లు సిల్వర్ పతకాలు సాధించారు. అదేవిధంగా ఎస్ఏ ముతహర్, ఎస్ హర్షిణి, జి. వైజయంతి, పి. కీర్తనలు బ్రాంజ్ మెడళ్లను సాధించారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థినులు 10 పతకాలు సాధించి పాఠశాల పేరును మరింత ఇనుమడింపజేశారు. ఇందుకు ప్రధానంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక ప్రత్యేకంగా చొరవ తీసుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న బాక్సింగ్ నైపుణ్యాలన వెలికితీసేలా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి ఇచ్చిన ప్రోత్సాహం, అదేవిధంగా అడిగిన వెంటనే రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి లక్ష రూపాయల విలువ చేసే బాక్సింగ్ కిట్టును ఈ పాఠశాలకు అందజేశారు. వారిచ్చిన సహకారం, ప్రధానోపాధ్యాయుని ప్రోత్సాహంతో ఈ విధమైన పతకాలు సాధించడం జరిగిందని ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ దేవిక తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు నరసింహామూర్తి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## బ్లూక్రాస్ సహకారంతో వీధి కుక్కలకు టీకాలు



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** కోవూరు మండలం కోవూరు పంచాయతీ పరిధిలోని పీఆర్ కాలనీ , తదితర ప్రాంతాల్లో బ్లూ క్రాస్ సహకారంతో వీధి కుక్కలకు టీకాలు వసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి చందన మాట్లాడుతూ వీధి కుక్కలన్నింటికీ ఇంజక్షన్లు వేసే కార్యక్రమాన్ని చపడుతున్నామని, ఇందుకు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, బ్లూ క్రాస్ సభ్యులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించాలి



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** సమాజంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా యవత స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కోవూరు పంచాయతీ పరిధిలోని ఎస్ఎస్ఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సుమన్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను గురువారం ఆయన కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించి ప్రజలకు సురక్షిత నీరు అందించాలన్నారు. కోవూరు మండల వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షుడుఅనూ ప్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తది తరులు ఉన్నారు.

## విద్యార్థులు తస్మాస్‌జాగ్రత్త

**నెల్లూరుక్రైమ్, మే4, ప్రభాతవార్త:** నగరంలోని సంతపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి నెల్లూరు బ్యారేజీ, నదీపరీవాహక ప్రాంతాలలో ఎవరుకూడా ఈతకు వెళ్ళరాదని సంతపేట సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కళ్యాణ్ రాజు తెలిపారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ఎండవేడిమికి తాళలేక విద్యార్థులు కొంతమంది ఉల్లాసంగా వుండేదుకు పెన్నానదిలో ఈతకు వెళుతున్నారని అలావెళ్ళిన వారిలో కొందరు మృత్యువాత పడినట్లు తెలిపారు. అందువల్ల తల్లి, దండ్రులు తమపిల్లలు ఎక్కడికి వెళుతున్నారో ఏమిచేస్తున్నారో.. నిఘా వుంచాలని సూచించారు.

## చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ చూపాలి



**కోవూరు, మే 4 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాలని ద్రోణాచార్య అవార్డు గ్రహీత, రాష్ట్ర బాక్సింగ్ కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. తిరుపతి జిల్లా తారకరామ స్టేడియంలో గురువారం ముగిసిన సీఎం కప్ పోటీల్లో బాక్సింగ్‌లో గెలుపొందిన విద్యార్థినులకు మెడల్స్, దృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థినులు బాక్సింగ్ పట్ల మక్కువ చూపడం అభినందనీయమని, ఇదేస్ఫూర్తిని నిరంతరం కొనసాగిస్తూ జాతీయ స్థాయిలో మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కోచింగ్ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ దేవికను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాప్ సభ్యులు , తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, మే 4 ప్రభాతవార్త** సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన కాసుల సురేష్, శ్రావణి దంపతుల కుమార్తె కాసుల లాస్య పుట్టిన రోజు సందర్భంగా గురువారం కావలి ముసునూరు వినాయక కాలనీలో వుంటున్న పుట్టు దివ్యాంగులు అంక మ్మరావు, శ్రీనులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, సంయుక్త సేవా సంస్థ సభ్యుల సహకారంతో మందులకు వెయ్యి రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ వినాయక కాలనీలో నివాసం వుంటున్న పుట్టు దివ్యాంగులు అంకమ్మరావు, శ్రీనులు అనేక ఇబ్బందులు పడుతుండటంతో కాసుల సురేష్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. ఆయన వెంటనే స్పందించి వారి కుమార్తె లాస్య పుట్టిన రోజు సందర్భంగా నిత్యావసర సరుకులు అందజేయడం సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపి లాస్యకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దాతలు కాసుల సురేష్, శ్రావణి, కాసుల లావ్యలు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో వేసవి ఫుట్‌బాల్ క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం



**బిట్రగుంట, మే 4 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బిట్రగుంటలో జిల్లా క్రీడా సాధికారిక సంస్థ ఆదేశాలతో బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బిట్రగుంట ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి ఫుట్‌బాల్ క్రీడా శిక్షణా శిబిరం గురువారం ప్రారంభమైంది. రైల్వే ఇంగ్లీషు మీడియం స్కూలు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని బిట్రగుంట ఎస్ఐ ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలక్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు ఎస్.ఎ.నవీద్, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, మైనార్టీ నేత ఎస్.కె.సమీవుల్లా, శిక్షణ ఇచ్చే క్రీడాకారులు ఎ.పవన్, పండు, ఫయాజ్‌లు పాల్గొన్నారు.

## రైలు ఢీకొనడంతో వ్యక్తిమృతి

**నెల్లూరుక్రైమ్, మే4, ప్రభాతవార్త:** నగరంలోని వేదాయపాళెం రైల్వేస్టేషన్‌కు సమీపదూరంలో 60 సంవత్సరాల వ్యక్తి మృతిచెందాడన్న సమాచారంతో సంఘటనా స్తలానికి చేరుకున్న రైల్వేపోలీసులు గుర్తుతెలియని వ్యక్తిమృతి కింద కేసునమోదుచేసినట్లు తెలిపారు. వారుమాట్లాడుతు తెల్లవారుజామున నిద్రమత్తులో రైలులో నుండి జారిపడి మృతిచెందాడని మృతుడు ఆరంజ్‌కలర్ టీ షర్టు తెలుపు మరియు ఎరుపురంగు షాట్ ధరించినట్లు ఎడమచేయి భుజంవద్ద ఆపరేషన్ చేసి చేయితొలగించినట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామాకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తుచేస్తున్నట్లు సబ్‌ఇన్‌స్పెక్టర్ హరిచందనతెలి పారు. మృతుడిఫోటోను అన్ని పోలీస్‌స్టేషన్లకు పంపామని ఎవరికైనా మృతుడి ఆచూకి తెలిస్తే తమను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెస్ రాజు పుట్టినరోజు వేడుకలు



**కందుకూరు, మే4, ప్రభాతవార్త** కందుకూరు దళిత ముద్దుబిడ్డ, పసుపు సైనికుడు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్‌రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెస్ రాజుపుట్టినరోజు వేడుకలు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సూచనలమేరకు పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, నార్నెరోశయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధు, దువ్వూరి రమేష్‌చంద్ర, నవరత్నం, పెంచలయ్య, సంజీవరావు, మాల్యాద్రి, మున్నా, మయూరి, వెంకటకృష్ణ, శిఖామణి, వీరాస్వామి, వేణు, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, చనమాల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్



**గుడ్లూరు, మే4, ప్రభాతవార్త** గుడ్లూరు మండలం పరకొండపాడు పంచాయతీలోని వడ్లమూడివారిపాలెం గ్రామంలో గురువారం శ్రీ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి, దత్తాత్రేయ స్వామి, గరుత్మంతుడు విగ్రహప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికినెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెల్లరాయి అక్రమదారులపై దాడులు



**ఉదయగిరి మే 4 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాలలో చెలరేగిపోతున్న తెల్లరాయి అక్రమదారులపై ఉదయగిరి పారెస్టు రేంజి అధికారులు ముమ్మర దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 220 ప్రోక్లేన్ ఒకకారు, రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పారెస్టు రేంజి ఆఫీసర్ ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతు మైనింగ్ అనుమతులు లేకుండా ఎవ్వరైనా తెల్లరాయిని తరలించే విధంగా ప్రయత్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## డిగ్రీ ఫలితాల్లో యూనివర్శిటీ టాపర్లుగా కృష్ణచైతన్య విద్యార్థులు



**నెల్లూరు,మే4 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ప్రధమసెమిష్టర్ ఫలితాల్లో అన్నీ విభాగాల్లో నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. బిఏస్సీలో ఎం.జోష్నప్రియ 99.8శాతంతో యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా ఎస్.శిల్పా, జివి.సమీరాలు 99 శాతం, కె.సాయి హారిక, సిహెచ్.యామినిలు 98శాతం మార్కులు సాదించి సత్తాచాటారు. బిఎస్సీ లైఫ్‌సైన్స్‌లో 99.8శాతం మార్కులతో షేక్.ఆస్మా, షేక్.హీనాసుల్తానాలులు యూనివర్శిటీ ప్రధమర్యాంకులు కైవశం చేసుకున్నారు. అలాగే ఆర్.సుక్రుత99శాతం, షేక్.సుహేమ98.5శాతం మార్కులు సాధించారు. బిసిఏలో 99.5శాతం మార్కులతో కె.జయశ్రీ యూనివర్శిటీ టాపర్‌గా నిలువగా ఎం.గిరీష్‌కుమార్ 99శాతం, షేక్.నసీమాలు 98.5శాతం తోఉత్తమ ప్రతిభ కనపరిచారు. బిబిఏ విభాగంలో 95శాతం మార్కులతో టి.యశ్వంత్ టాపర్‌గా నిలువగా జి.లక్ష్మీభవిష్య 94.5శాతం, ఆర్. శ్రీహర్షలు94శాతం మార్కులు సాదించారు. బికాంలో 98శాతం మార్కులతో సిహెచ్.రోజాంజలి 98శాతం మార్కులతో యూనివర్శిటీ టాప ర్‌గా నిలువగా ఓ.రమా 94శాతం, ఎం.మౌనిక, టి.సిరిచందనలు 93శాతం తో ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా గురువారం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పా టుచేశారు. కృష్ణచైతన్య విదా ్యసంస్థల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి లు మాట్లాడుతు తమ విద్యార్థులు అన్నీ విభాగాల్లో యూనివర్శిటీ టాపర్లుగా నిలువటం గర్వకారణమన్నారు. 99శాతం కంటే ఎక్కువ మార్కులను 6మంది విద్యార్థులు, 98శాతం కంటే ఎక్కువ మార్కులకు 14మంది సాదించారన్నారు. 95శాతం కంటే అధికమైన మార్కులను 78మంది విద్యార్థులకు కైవశం చేసుకోవటం జరిగిందని, 90కు పైగా మార్కులను 328మంది సాధించారన్నారు. 75శాతంకుపైగా మార్కులను 868మి సాధించి సత్తా చాటారన్నారు. గణితంలో 369మంది, స్టాటిస్టిక్స్‌లో 16మంది, అకౌంట్స్‌లో 7మంది, పిజిక్స్‌లో 9మంది, కెమిస్ట్రీలో10మంది, బయోటెక్‌లో 6మంది విదా ్యర్థులు నూటిని 100శాతం మార్కులు సాధించి చరిత్ర తిరగ రాశారన్నారు. అలాగే ఇటీవల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో టెక్ మహీంద్రాకు 64మంది, ఐసాన్ కు 35 మంది, పెన్ సెటర్‌కు 12మంది ఉద్యోగాలకు ఎంపికైయ్యారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులుతమపై పెట్టుకు న్న నమ్మకాన్ని ఓమ్ముకానివ్వబోమని స ్పష్టంచేశారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ బి.సుధారాణి, అడ్మిన్ డీన్ సి.రామాంజనేయు లు రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.నాగయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెమిష్టర్ ఫలితాల్లో ప్రతిభచాటిన రావూస్ విద్యార్థులు



**నెల్లూరు,మే4 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్‌డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమప్రతిభ కనపరిచి సత్తా చాటారు. బిఎస్సీ ఎల్ఎస్‌లో షేక్.సుల్తానా99.3శాతం మార్కులతో ప్రతిభ కనపరిచింది. బిఎస్సీ ఎమ్మెసీఎస్‌లో షేక్.సోఫియా 99శాతం, బిసిఏలో ఏ.అనిత 98శాతం, బిబిఏలో సాక్షిజైన్98శాతం సాధించి ప్రతిభ కనపరిచారు. ఈ సందర్బంగా గురువారం స్థానిక కళాశాలలో ర్యాంకర్లకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావూస్ కళాశాల డైరెక్టర్ వై.శివసంకేత్ ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. తమ విద్యార్థులను విద్య, ఉద్యోగ అవకాశాల్లో ముందు నిలపాలన్నదే తమ ద్యేయమన్నారు. ఇందుకు తగినట్టుగానే విద ్య, ఉపాది అవకాశాల్లో అన్నీ విభాగాల్లో తమ విద్యార్థులు ఉన్నతంగా రాణించటం జరుగుతుందన్నారు. డిగ్రీ పూరైన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిచేందుకు ప్రాంగణ ఎంపికలను నిర్వహించి ప్రముఖ ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. అనంతరం ర్యాంకులు సాదించిన విదా ్యర్థులకు పుష ్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివారెడ్డి, ప్రిన్సిపాల్ షరీఫ్,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతస్థాయికి చేరాలంటే మంచి విద్యే మార్గం



**ఆత్మకూరు,మే4ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయికి చేరాలంటే మంచి విద్యతోనే సాధ్యమవుతుందని , రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికోసం అనేక పథకాలను రూపొందించి కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఉద్యోగ విజయోత్సవ సభను గురువారం నిర్వహించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు 21మందికి వివిధ సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఎంపికల్లో ఉద్యోగా అవకాశాలు దక్కాయి. వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే మంచి సంస్థల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు లభిచండం అదృష్టమన్నారు. తొలి జీతం అందుకున్న శుభదినం మరిచిపోలేని అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఇలాంటి అనుభూతి తాను పొందానని గుర్తు చేసుకున్నారు. సొంతకాళ్ళపై నిలబడి వేలాది రూపాయల జీతం అందుకునే అవకాశం కళాశాలల్లో క్యాంపస్ ఎంపికల ద్వారా పలు ప్రవేటు కంపెనీలు కల్పిస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా పాలిటెక్నిక్ కాశాలో 3500మందికి ఉద్యోగ అవకాశాలు దక్కాయన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేదికాదని ప్రస్తుతం భారతీయుల శక్తిసామర్థ్యాలను తెలివితేటలను పలు దేశాలు గుర్తించి పెద్ద కంపెనీల్లో మన దేశం వారికి అత్యున్నత స్థానాలు కల్పించిన విషయాన్ని ఆయన వివరించారు. ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే మూడు మార్లు ఉద్యోగ మేళా నిర్వహించామన్నారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి నియామక పత్రాలను అందజేశారు.

## అన్నదానాలు, చలివేంద్రాలు ఏర్పాటు

**చేజర్ల,మే4ప్రభాతవార్త:** పెనుశిల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని ఆదూరుపల్లి, కలువాయి మండలం దాచూరు, పెరమకొండ గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. పెంచలకోనకు వెళ్ళివచ్చే భక్తులకు మజ్జిగ, షరబత్‌లను అందజేశారు. అన్నదాన శిబిరాలను ఏర్పాటు చేసి యాత్రికుల సౌకర్యార్థం అన్నదానాలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో ఇక్కడ చలివేంద్రాలు, అన్నదానాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా గురువారం ఈకార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు , యువత స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఆత్మకూరు కమిషనర్‌గా నాగేశ్వరరావు



నెల్లూరు కార్పొరేషన్,మే4,ప్రభాతవార్త నెల్లూరు కార్పొరేషన్‌లో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న బి.నాగేశ్వరరావును ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ నియమిస్తూ ఎపి.డి.ఎమ్.ఎ కోటేశ్వరరావు గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. రెండు రోజులలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## సజ్జలను కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,మే4 ప్రభాతవార్త-విద్య** ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని తూర్పురాయలసీమ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయాడలోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యా ధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ఇంటర్ కళాశాలల్లో పనిచేస్తున్న కాం ట్రాక్ట్ అధ్యాపకులకు గత 12 నెలలుగా జీతాలు ఇవ్వలేదని, అలాగే వారి కాంట్రాక్టును కూడా రెన్యువల్ చేయాల్సి ఉందన్నారు. విక్రమసింహపురి, శ్రీవెంకటేశ్వర, ద్రావిడన్ యూనివర్శిటీల్లో పనిచేస్తున్న ఒప్పంద అద్యాపకులకు సంబందించి 110 జీఓ అమలులో జాప్యం జరుగుతుందని , వెంటనే జిఓ 110 ప్రకారం వేతనాలు , డిజిగ్నేషన్ మారు ్పలు జరిపించాలన్నారు. ఇటీవల జరిగిన 1998 డిఎస్సీలలో మిగిలిన 2000మంది కూడా అవకాశం ఇవ్వాలని సజ్జలను కోరటం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన సజ్జల విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే డిఎస్సీలో మిగిలిన అభ్యర్థులకు కేజీబీవి, మెడల్‌స్కూల్స్, గురుకులాల్లో ఉన్న ఖాళీలలను బట్టి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తాను అడిగిన వెంటనే స్పందించి సమ స్యల పరిష్కారానికి కృషిచేసిన సజ్జలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి నూతన జూనియర్ సివిల్ జడ్జిని సత్కరించిన మాజీ ఎజిపి పోట్లూరి



**కావలి, మే 4 ప్రభాతవార్త** కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీపై వచ్చిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కావలి సీనియర్ న్యాయవాది, మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు గురువారం నూతన జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి స్వాగతించారు. నూతన న్యాయమూర్తి వరలక్ష్మికి కోర్టు ఇన్‌చార్జ్ జడ్జి సాయిరాం బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పోట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయమూర్తి వరలక్ష్మి కేసులను త్వరిగతిన పరిష్కరించి ప్రజలకు మేలైన న్యాయ సేవలందించాలని తెలిపారు. పోట్లూరు వెంట న్యాయవాదులు పి.వి.రాఘవరావు, జోసఫ్, కోమలి,జాన్సీ, సిబ్బంది కోటా శ్రీనివాసులు, పి.విజయ్‌కుమార్, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**చేజర్ల,మే4ప్రభాతవార్త:** చేజర్ల మండలం యనమదలకు చెందిన అక్కెం తిరుపతిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ ్యంలో ఆసుపత్రిలో చికిత్సకోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 10లక్షల రూపాయల చెక్కును గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. తిరుపతిరెడ్డి గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య ంతో బాధపడుతూ తిరుపతి, చెన్నై నగరాల్లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నా డు. ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధికోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈవిషయాన్ని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన సిఎం జగన్మో హన్‌రెడ్డిని సంప్రదించి 10లక్షల రూ పాయల చెక్కును గురువారం యనమదలలో సర్పంచ్ నోటి సుందరరామిరెడ్డికి అందజేశారు. తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యానికి చింతించవద్దని వారికి భరోసా ఇచ్చారు. వైఎస్‌ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యనమదల ఉప సర్పంచ్ గుడిపాటి ప్రభాకర్‌నాయుడు, వైసిపి నాయకులు కొండ్రెడ్డి రవికుమార్‌రెడ్డి, గ్రామస్తులు , వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## అందించిన సంక్షేమం ప్రతి ఇంటికి చేరింది



మర్రిపాడు,మే4ప్రభాతవార్త: మర్రిపాడు మండలం పల్లవోలు గ్రామంలో గురువారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రనజలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధి కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంటా ఎమ్మెల్యేకు అపూర్వ ఆదరణ లభించింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏరాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అలా అందిన పథకాలు ప్రజలకుచేరుతున్నాయాలేదా అని ప్రజా ప్రతినిధులను ప్రతి ఇంటికి పంపివారి సంక్షేమాన్ని వివరించడం , సమస్యలు తెలుసుకోవడం లాంటి కార్యక్రమాలను చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్నే అన్నారు. పల్లవోలు సచివాలయం పరిధిలో సుమారు 13.50 కోట్లు అభివృద్ధి, సంక్షేమం కింద మంజూరు చేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం లాంటి బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వయంత్రాంగం గ్రామాలకు వస్తుండడంతో ప్రజలంతా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని సంక్షేమాన్నిఅందించడమే కాకుండా అభివృద్ధి , సమస్యల పరిష్కారం కూడా చేసి చూపుతున్నామన్నారు. నియోజకవర్గంలోని 17వేల ఎకరాలకు ఆ సమస్యతీరిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలో అత్యవసరమైన అభివృద్ధికోసం అందజేస్తున్న నిధులతో గ్రామానికి అవసరమైన పనులు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, స్థానిక నాయకులు చంద్రా నారాయణస్వామి, పొంగూరు సుధాకర్, జి.రవీంద్రబాబు, ఎంపిటిసి సభ్యులు స్వాతి, ఎంపిడిఓ మస్తాన్‌ఖాన్, మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోనలో సింహ వాహనంపై నృసింహుని చిద్విలాసం







**పెంచలకోన(రాపూరు),మే4ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనారసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన గురువారం స్వామి వారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వార్లకు పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం స్వామి వారిని సింహ వాహనంపైవుంచి గిరి ప్రదక్షిణ చేస్తూ కోనలోని మాఢవీధులలో సింహ వాహన క్షేత్రోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి,అమ్మవార్లఉత్సవ మూర్తులకు పాలు,పేరుగు,తేనే,నెయ్యి,పంచదార,కొబ్బరీ నీరు, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు,పండ్ల రసాలతోపాటు, కుంకుమ,చందనం, వంటి వాటితో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఓ కోవూరు జనార్ధన్ రెడ్డి, ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్యస్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వేదపండితులు త్రినాద్ స్వామి, నాగరాజు స్వామి, తిరుమల..తిరుపతి దేవస్థానం వేదపండితులు వున్నారు.

## నృసింహ జయంతీ సందర్బంగా భక్తులకు పాపకన్ను అన్నదానం



**రాపూరు,మే04ప్రభాతవార్త** శ్రీ పెనుశిల లక్ష్మీనారసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెంచలకోనకు పెద్ద ఎత్తున వచ్చేభక్తులకు పెద్ద ఎత్తున అన్నదా కార్యక్రమాన్ని గురువారం రాపూరు ఏయంసీ మాజీ చైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి నిర్వహించారు. ఇందులో బాగంగా తెగచర్ల..పెంచలకోన క్రాస్ రోడ్ వద్ద కోనకు వేల్లే భక్తులకు అన్నదానం నిర్వహించారు. దీంతో పాటు భక్తులకు మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున వచ్చే భక్తుల సౌకర్యార్ధంసుమారు 5 వేల మందికి అన్నదాన కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు, అలాగే రెండు రోజుల పాటు మజ్జిగ ప్యాకెట్‌లు కూడా భక్తులకు అందిస్తున్నట్లు పాపకన్ను మధుసూధన్ రెడ్డి తెలిపారు.

## మెట్టుకూరు ధనుంజయ రెడ్డిచే పెద్ద ఎత్తున మజ్జిగ చలివేంద్రాలు



**రాపూరు,మే4ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకుడు,జిల్లా కేంద్ర సహాకార బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టుకూరుధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో పెంచలకోన బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు పలు గ్రామాల కూడలిలలో మజ్జిగచలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో బాగంగా గురువారం రాపూరు,ఏపూరు, అకిలివలస,ఓబులాయపల్లి గ్రామరహదారిల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాల వద్ద వైసిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డిమధుసూధన్ రెడ్డి, కూకాటీ పెంచలయ్య, గడ్డం సంజీవ రెడ్డి, అకిలివలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డిలు ఈ చలివేంద్రాలలోభక్తులకు మజ్జిగ పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వేసవిలో దాహార్తిని తీర్చేనిమిత్తం మెట్టుకూరు ధనుంజయ రెడ్డి యంసీ పౌండేషన్ ద్వారా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారుతెలిపారు మండల కోఆప్షన్‌సభ్యుడుసయ్యద్,తూమాయి సర్పంచ్‌పైడిపూల చంద్రమోహన్,కూనిపోగు కన్నయ్య తదితరులున్నారు.

## వాలంటీర్ల కుటుంబాలకు ఆర్థికసాయం



**మర్రిపాడు,మే4ప్రభాతవార్త:**మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లోని ఎమ్మెల్యే నివాసంలో ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్‌పేట మండలం గుడిపాడు సచివాలయం పరిధిలో ఇటీవల మృతిచెందిన ఇరువురు వాలంటీర్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ద్వారా మంజూరైన 10లక్షల రూపాయల నగదు చెక్కులను నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గ్రామస్థాయిలో పాలన సాగించేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో వాలంటీర్‌లు కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని , అలాంటివారి కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి ముందుంటారన్నారు. గతనెల 12న గుడిపాడు సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తూ మృతిచెందిన వాలంటీర్‌లు బి.హైమావతి, డి.వెంగళరావ్ కుటుంబాలకు ఆర్థికసాయం అందజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన వెంటనే స్పందించారని వాలంటీర్లకు ఒక్కోకుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు 5లక్షల రూపాయల వంతున మంజూరు చేశారన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆసంక్షేమ ఫలాలను అందిస్తున్న వాలంటీర్ల పట్ల కూడా బాధ్యత తీసుకుంటున్నారని ఇలాంటి సంక్షేమ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.